

రోడ్‌షోకు హాజరైన అశేష జనవాహిని

మాట్లాడుతున్న వరంగల్ అభ్యర్థి సుధీర్‌కుమార్, పక్కన ఎర్రబెల్లి

# మీ ఆడబిడ్డను ఆశీర్వదించండి



మహబూబాబాద్ రోడ్‌షోలో మాట్లాడుతున్న అభ్యర్థి కవిత, పక్కన ఎమ్మెల్సీ రవీందర్‌రావు, శంకర్‌నాయక్

**కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు**
- కారు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి
- మహబూబాబాద్ లోక్‌సభ అభ్యర్థి మాలోత్ కవిత
- మానుకోట, గార్ల మండలాల్లో రోడ్ షో

మహబూబాబాద్/గార్ల, మే 11 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ మహబూబాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి గెలిపించాలని మాలోత్ కవిత అన్నారు. శనివారం ఆమె మహబూబాబాద్ పట్టణం, గార్ల మండలంలో విస్తృత ప్రచారం చేశారు. మహబూబాబాద్‌లో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక వైఎస్సార్ జంక్షన్ నుంచి మదర్ థెరిసా సెంటర్ వరకు, గార్ల మండలకేంద్రంలోని నెహ్రూసెంటర్, ముల్కనూర్, చిన్న కిష్టాపురం, పెద్ద కిష్టాపురం, సత్యనారాయణపురం గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంల్లో ఎంపీ అభ్యర్థి కవిత మాట్లాడుతూ పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. లోక్‌సభ పరిధిలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకున్నానన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రైతులకు కరెంట్, నీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. ఆ పార్టీ నేతలు ప్రచారానికి వెళ్తే రైతులు తిరుగబడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు బలరాంనాయక్, సీతారాంనాయక్ ఎప్పుడైనా ప్రజల వద్దకు వచ్చారా? కష్టాలు తెలుసా ? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎంతో మందికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. కేసీఆర్ మహబూబాబాద్‌కు వస్తే సభ దద్దరిల్లి పోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వస్తే ప్రజలు రాకపోవడంతో గంట సేపు బస్సులోనే ఉన్నారని తెలిపారు. బీజేపీ, మోదీ దేవుడి పేరు చెప్పి మాయ చేయాలని చూస్తున్నారని, వారిని మానుకోట ప్రజలు సహించరన్నారు.

అనంతరం గార్ల మండకేంద్రానికి చెందిన మాధురి రోడ్డు ప్రమాదంలో గాయపడగా కవిత పరామర్శించారు. ప్రచారంలో బీఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, నాయకులు పానుగంటి రాధా కృష్ణ, గాజుల గణేశ్, లింగాల ఉమేశ్, రెడ్డిమల్ల ఉమేశ్, బుడిగ మురళి, రాజు, మండల నాయకులు, అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, గ్రామ అధ్యక్షులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



గార్ల : మండలకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ

# తెలంగాణ గొంతుక బీఆర్ఎస్‌కు పట్టంకట్టండి

- కాంగ్రెస్, బీజేపీలు మోసకారి పార్టీలు
- సీఎం రేవంత్ ఓ మోసగాడు
- అబద్ధపు హామీలతో గద్దె నెక్కాడు : మాజీ మంత్రి ఎర్రబెల్లి
- కడియం.. అరూరి ద్రోహులు : మాజీ స్పీకర్ సిరికొండ
- పార్టీలు మారే వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్
- పాలకుర్తి రోడ్‌షోకు తరలివచ్చిన అశేష జనవాహిని

## కారు గుర్తుకు ఓటేసి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి

పాలకుర్తి రూరల్, మే 11: ప్రజల గొంతుక బీఆర్ఎస్ పార్టీయేనని, ఢిల్లీలో తెలంగాణ వాణి వినిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేసి వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చి మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, బీజేపీలను బొంద పెట్టాలన్నారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన శనివారం జనగామ జిల్లా పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో రోడ్‌షోలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, వరంగల్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డితో కలిసి ఎర్రబెల్లి హాజరయ్యారు. రోడ్‌షోకు పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పాలకుర్తి జనసంద్రమైంది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజల బతుకులు ఆగమయ్యాన్నారు. ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఏడాదిలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం ఖాయమని, ప్రజలు మధ్యంతర ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. హామీలను అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి విఫలమయ్యారన్నారు. కారు గుర్తుపై గెలిచి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, బీజేపీలో చేరిన అరూరి రమేశ్ దొంగలని మండిపడ్డారు. కడియం శ్రీహరికి రాజకీయ భిక్ష పెట్టిందే తానని గుర్తు చేశారు. కడియం శ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యేగాపోటీ చేసి నాలుగుసార్లు ఓడిపోయాడని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, గోదావరి జలాలతో చెరువులు నింపానన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లానీరు ఇచ్చామని, గ్రామాల్లో సీసీరోడ్లు వేశానన్నారు. తండాలను జీపీలుగా మార్చానని చెప్పారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ఇన్ని చేసిన తనను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడగొట్టారని మాజీ ఎర్రబెల్లి ఒక్కసారిగా భావోద్వేగానికి గురి కావడంతో మహిళలు కంట తడిపెట్టారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు, నాయకుల కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధమన్నారు. పాలకుర్తి గడ్డ దయన్న అడ్డా అని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ పాలకుర్తి నుంచే విజయం సాధిస్తానన్నారు. పాలకుర్తిలో 20 వేల మెజార్టీ బీఆర్ఎస్‌కు ఖాయమన్నారు. ప్రజల గొంతుక బీఆర్ఎస్ పార్టీ అన్నారు. ఢిల్లీలో తెలంగాణ వాణి వినిపించేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### పీఎం, సీఎం వచ్చినా గెలుపు నాదే : సుధీర్‌కుమార్, వరంగల్ అభ్యర్థి

ఎన్నికల ప్రచారానికి ప్రధాని నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి వచ్చి ప్రచారం చేసినా వరంగల్ ఎంపీగా గెలుపు తనదేనని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ స్పష్టంచేశారు. పార్టీలు మారే వారికి వరంగల్ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కడియం శ్రీహరి ఓ దొంగ, అరూరి రమేశ్ భూ బకాసురుడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీవి మోసపు మాటలన్నారు. ఆబద్ధాలను ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. దమ్ముంటే కడియం శ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని ఆయన సవాల్ విసిరారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల ఎంపీపీలు నల్లా నాగిరెడ్డి, ధరావత్ జ్యోతి, జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్, పాలకుర్తి, కొడకండ్ల జడ్పీటీసీలు పుస్కూరి శ్రీనివాస్‌రావు, కేలోత్ సత్తమ్మ, బీఆర్ఎస్ పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలల అధ్యక్షులు పసునూరి నవీన్, సిందె రామోజీ, తీగల దయాకర్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, పేరం రాము, దీకొండ వెంకటేశ్వర్‌రావు, బస్వ మల్లేశ్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, ఎండీ మదార్, కొల్లూరు సోమయ్య, బొబ్బల అశోక్‌రెడ్డి, చింత రవి, మాచర్ల ఎల్లయ్య, వీరమల్ల రాజు, మేకల సంపత్, వంగ అర్జున్, బాకీ ప్రేమ్ కుమార్, జక్కుల విజయమ్మ పాల్గొన్నారు.






### కడియం శ్రీహరి కాదు.. కన్నింగ్ శ్రీహరి : - ఏనుగుల రాకేశ్‌రెడ్డి

కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి.. ఓ కన్నింగ్ శ్రీహరి అని బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేశ్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్‌కు మోసం చేసిన కడియం శ్రీహరి, అరూరి రమేశ్‌కు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. మార్పు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టిందని మండిపడ్డారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు భర్తీ చేసిన ఉద్యోగాలే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క ఉద్యోగానికి నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజల బతుకులు ఆగమయ్యాయన్నారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

### కడియం.., అరూరి తెలంగాణ ద్రోహులు : సిరికొండ

కడియం శ్రీహరి, అరూరి రమేశ్ ఇద్దరూ తెలంగాణ ద్రోహులని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఓటుతో కడియం శ్రీహరి కుటుంబాన్ని రాజకీయంగా పాతరేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చిత్తుగా ఓడించాలన్నారు. తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని సిరికొండ విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థికి 50 వేల మెజార్టీ ఇవ్వాలని కోరారు.

# సుధీర్‌కుమార్‌కు 30వేల మెజార్టీ ఖాయం

**{ ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది బీఆర్ఎస్సే }**

- విభజన హామీలు నెరవేర్చని బీజేపీకి ఓటెందుకు వేయాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- కాంగ్రెస్, బీజేపీలకు ఓటమి భయం
- హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం

హనుమకొండ, మే 11 : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ 30వేల పైచిలుకు మెజార్టీతో గెలవడం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్‌రావు ధీమా వ్యక్తంచేశారు. శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, అభ్యర్థి సుధీర్‌కుమార్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మోస పూరిత హామీలను నమ్మి కాంగ్రెస్‌కు ఓట్లు వేసి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి, మళ్లీ ఆగస్టు 15వ తేదీ వరకు గడువు పెట్టి మరోసారి రైతులను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఏ దవాఖానలో ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని, కల్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వలేదని చెప్పారు. ధైర్యం ఉంటే కడియం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అరూరి అవినీతిపరుడు, భూ కబ్జాకోరు అని విభజన చట్టంలో ఒక్క హామీనీ అమలుచేయని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ఎర్రబెల్లి ప్రశ్నించారు.

**అవినీతి, అణచివేతకు బ్రాండ్ కడియం.. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్**

అవినీతికి, అణచివేతకు బ్రాండ్ కడియం శ్రీహరి అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉందన్నారు. కడియం మాదిగ జాతిని అడ్డుపెట్టుకుని పదవులు పొంది అదే జాతిని అణగదొక్కాడన్నారు. అరూరి, కడియం గురుశిష్యులని, వీరు చీకటి ఒప్పందం కుదుర్చుకుని ప్రజల ముందుకు వస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఒప్పందం చేసుకొంటే ఈటలను ఓడించింది ఎవరని ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పుచేతల్లో నడుస్తున్న చోటేభాయ్ రేవంత్‌రెడ్డి, బడేభాయ్ మోదీ బీఆర్ఎస్‌పై, కేసీఆర్ కుటుంబంపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శ్రీహరికి ఈ ఎన్నికలతో రాజకీయ సమాధి తప్పదన్నారు.





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పక్కన దాస్యం వినయ్‌భాస్కర్, అభ్యర్థి సుధీర్‌కుమార్

**ద్రోహులకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం: సుధీర్‌కుమార్**

వరంగల్‌లో ఓటమి భయంతోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వరంగల్‌లో పర్యటించారని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్, కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్‌గౌడ్, కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం

- పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌ను గెలిపించాలి
- అవకాశవాది కడియంకు, నిజాయితీపరుడైన సుధీర్‌కు పోటీ
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పక్కన రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, మే 11 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నెరవేర్చకపోగా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తున్నదని జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి గాంధీ చౌరస్తా వరకు బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించాయి. మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్ అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాజీ ఎమ్మెల్యే, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి రాష్ట్రంలో అధికారం చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డి ఐదు నెలల్లో ఏమీ చేయలేదన్నారు. అవకాశవాది కడియం శ్రీహరికి, నిజాయితీపరుడైన సుధీర్‌కుమార్‌కు మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

**కడియంకు గుణపాఠం చెప్పాలి : రాజయ్య**

కారు గుర్తుపై పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచి, అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరికి ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, నాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి, అక్కనపల్లి బాలరాజు, బంగ్లా శ్రీను, సేవెల్లి సంపత్ కుమార్, చల్లా చందర్‌రెడ్డి,కుమార్, రమేశ్‌నాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.